www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

సంపుటి - 3 సంచిక -42 సోమవారం 12 మే 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# ఉల్లంఘిస్తే ఊరుకోవద్దు

## పిఓకె అప్పగించాల్సిందే

ఉగ్రవాదుల అప్పగింతపై చర్చలకు సిద్ధం

ఆపరేషన్ సిందూర్ ఆగలేదు ప్రధాని మోడీ సంచలన ప్రకటన



ఆపరేషన్ సిందూర్ ద్వారా సైనికంగా,
రాజకీయంగా, మానసికంగా పాక్‌ను చావుదెబ్బ
కొట్టాం జైషే మహద్ ప్రధాన కార్యాలయంనేలమట్టం
రహిమ్యార్ ఖాన్ వైమానిక స్థావరంపూర్తిగా ధ్వంసం
ఉగ్రతండాలపై అగ్నివర్షంకురిపించాం
ఈ నెల 7న సైనిక చర్య తరువాత
పాక్ డిజిఎంఓకు సమాచారం ఇచ్చాం,
10నచర్చలకు ప్రతిపాదన వచ్చింది
వైమానిక స్థావరాలపైదాడులతో ఉక్కిరిబిక్కిరి
ఆ తరువాతే భారత్‌తోపోరాడలేమని చేతులెత్తేసింది
మీడియాకుకేంద్ర ప్రభుత్వ వర్గాల సమాచారం
నేడు హాట్‌లైన్ ద్వారా భారత్, పాక్ డిజిఎంఓల చర్చలు

న్యూఢిల్లీ:మే 11 **ప్రజావినికిడి:** కశ్మీర్ విషయంలో తమకు స్ప ష్టమైన వైఖరి ఉందని భారత్ మరోసారి స్పష్టం చేసింది. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పిఓకె) తిరిగి రావడమనే ఒకే ఒక అంశం మిగిలి ఉందని తేల్చి చెప్పింది. ఈ మేరకు ప్రభుత్వ వర్గాలు మీడియాకు సమాచా రం ఇచ్చాయి. ఈనెల 7న పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు చేసిన తర్వాత పాక్ డిజిఎంఓకు సమాచచారం ఇచ్చామ ని, చర్చలకు సిద్ధంగా ఉన్నామని చెప్పామని వెల్లడించాయి. అయితే పాక్‌నుంచి మాత్రం ఎలాంటి స్పందన రాలేదని తెలిపాయి. ఇరు దేశాల మధ్య కాల్పులుతీవ్రస్థాయికి చేరుకున్న తర్వాత ఈ నెల10న పాకిస్థాన్‌నుంచి చర్చలకు ప్రతిపాదన వ చ్చినట్లు పేర్కొన్నాయి. ఆపరేషన్ సింధూ ర్ ప్రారంభమైన తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భద్రతా దళాలకు పాక్ బులెట్లకు శతఘ్ని గోళాలతో సమాధానంఇవ్వాల ని(వహాసే గోలీ చలేగి, తో యహాసే గోలా చలేగా) అని చెప్పారని కూడా ఆ వర్గాలు తెలిపాయి.మిగతాది 2లో...

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు
# ఏర్పాటు చేయాలి

ప్రధాని మోదీకి వేర్వేరుగా లేఖలు రాసిన రాహుల్, ఖర్గే

కాల్పుల విరమణను ఒ
మొదట ట్రంప్ ప్రకటించారు...
దీనిపై చర్చించాలి: ప్రధాని మోదీకి
రాహుల్ గాంధీ లేఖ
భారత్-పాక్ కాల్పుల విరమణ
పార్లమెంటు సమావేశానికి రాహుల్
గాంధీ, ఖర్గే డిమాండ్



న్యూఢిల్లీ:, మే 11 **ప్రజావినికిడి:** పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, తాజాగా భారత్-పాకిస్థాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం వంటి కీలక అంశాలపై చర్చించేందుకు తక్షణమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం వారు వేర్వేరుగా ప్రధానికి లేఖలు రాశారు. కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో కాల్పుల విరమణ ఒప్పందం ప్రకటించిన మరుసటి రోజే విపక్ష నేతలు ఈ డిమాండ్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మొదటగా ప్రకటించారు అనే అంశాన్ని రాహుల్ తన లేఖలో ప్రత్యేకంగా ప్రస్తావించారు."ప్రియమైన ప్రధానమంత్రి గారూ, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదట ప్రకటించినమిగతాది 2లో...





2లో

## మరికొన్ని నామినేటెడ్

### పదవులు భర్తీ చేసిన ఏపీ ప్రభుత్వం..

ఏపీలో కొనసాగుతున్న నామినేటెడ్ పదవుల పంపిణీ.
ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా ఆలపాటి సురేశ్ నియామకం
మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా రాయపాటి శైలజ ఎంపిక
వివిధ కార్పొరేషన్లకు కొత్త ఛైర్మన్లను ప్రకటించిన ప్రభుత్వం.
తెదేపా, జనసేన, బీజేపీలకు దక్కిన పలు నామినేటెడ్ పదవులు.

# అమరుడా ఇక సెలవ్

## ప్రభుత్వ లాంఛనాలతో అగ్నివీర్ మురళీ నాయక్‌కు అంత్యక్రియలు

### తరలివచ్చిన వేలాది జనం..

అశ్రునయనాల మధ్య అంతిమ వీడ్కోలు
అమర్ రహే అంటూ మిన్నంటిన నినాదాలు
పాడె మోసిన మంత్రి లోకేశ్.. చివరి దాకా అక్కడే
పార్థివ దేహానికి డిప్యూటీ సీఎం పవన్ ఘన నివాళి
ధైర్యంగా ఉండాలని నాయక్ తల్లిదండ్రులకు ఓదార్పు
పవన్ వ్యక్తిగతంగా రూ.25 లక్షల ఆర్థిక సాయం
ప్రభుత్వం తరపున రూ.50 లక్షలు, 5 ఎకరాల భూమి
, ఇంటి స్థలం, వీరజవాన్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం
కుటుంబానికి అండగా ఉంటామని సీఎం చంద్రబాబు భరోసా
మంత్రులు అనగాని, అనిత, సవిత, సత్యకుమార్ నివాళులు



2లో

## స్పీడ్‌గా రిజిస్ట్రేషన్లు

కార్యాలయాల్లో చెట్లకింద
నిరీక్షణలకు తెర
నేటి నుంచి మరో 25 సబ్
రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్
బుకింగ్ రద్దీ ఉన్నచోట
అదనపుసిబ్బంది నియామకం
: రెవెన్యూ మంత్రి పొంగులేటి
శ్రీనివాస్‌రెడ్డి



2లో




## ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకర్లంతా వారే
మొదటి మూడు ర్యాంకులూ ఆంధ్రప్రదేశ్ విద్యార్థులకే
టాపర్‌గా భరత్‌చంద్ర.. రామచరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు
అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో 9 మంది బాలురే
హైదరాబాద్ విద్యార్థి సాకేత్‌రెడ్డికి టాప్‌ర్యాంక్
తెలంగాణ ఎప్‌సెట్-2025 ఫలితాల విడుదల

ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్-2025లో అబ్బాయిలు సత్తా చాటారు. ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో అంతా బాలురే నిలిచారు. అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో తొమ్మిది ర్యాంకులను వారు కైవసం చేసుకున్నారు.

## పుష్కరాలకు సర్వం సిద్ధం

15నుంచి 26 వరకు సరస్వతిపుష్కరాలు
పుష్కరాలను ప్రారంభించనున్నసీఎం
పాల్గొననున్న పీఠాధిపతులు
లక్షలాదిగా తరలిరానున్న భక్తులు
కాళేశ్వరంలో సకల ఏర్పాట్లు
భక్తులకు సమాచారం కోసంప్రత్యేక యాప్
రూ.25 కోట్లతో పుష్కర అభివృద్ధి పనులు



2లో

# మరికొన్ని నామినేటెడ్ పదవులు భర్తీ

మే 11 **ప్రజావినికిడి:** ఆంధ్రప్రదేశ్‌లో నూతన ప్రభుత్వం కొలువుదీరిన నేపథ్యంలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా పలు కీలక సంస్థలకు ఛైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా, ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌గా అమరావతి జేఏసీకి చెందిన ఆలపాటి సురేశ్‌ను, ఏపీ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్‌గా అదే జేఏసీకి చెందిన రాయపాటి శైలజను నియమించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ (ఆప్కాబ్) ఛైర్మన్‌తో పాటు పలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల (డీసీసీబీ) ఛైర్మన్‌ల నియామకాలను సోమవారం సాయంత్రం పూర్తి చేసింది. ఈ క్రమంలోనే తాజాగా మరికొన్ని నామినేటెడ్ పదవులను కూడా భర్తీ చేస్తూ నిర్ణయం తీసుకుంది.

**వివిధ కార్పొరేషన్లు, సంస్థలకు నియమితులైన నూతన ఛైర్మన్లు**

ఆంధ్రప్రదేశ్ మహిళల సహకార ఆర్థిక కార్పొరేషన్: పీతల సుజాత (భీమవరం, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ ఎన్ఆర్టీ సొసైటీ : రవి వేమూరు (తెనాలి, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ బురుగుపల్లి శేషారావు (నిడదవోలు, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ అథారిటీ బోర్డు: డా. జెడ్. శివప్రసాద్ (నెల్లూరు సిటీ, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక వసతుల అభివృద్ధి కార్పొరేషన్ ఎస్. రాజశేఖర్ (కుప్పం, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య: ఆకాసపు స్వామి ( తాడేపల్లిగూడెం, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్: సుగుణమ్మ (తిరుపతి, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు: వెంకట శివుడు యాదవ్ (గుంతకల్, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికుల బోర్డు: వలవల బాబ్జీ (తాడేపల్లిగూడెం, టీడీపీ)
తిరుపతి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (తుడా): దివాకర్ రెడ్డి (తిరుపతి, టీడీపీ)
ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఈయుడీఏ): వాణి వెంకట శివ ప్రసాద్ పెన్నుబోయిన (ఏలూరు, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్: కె.ఎస్.జవహర్ (కొవ్వూరు, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య: పెదిరాజు కొల్లు (నరసాపురం, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ కుమ్మరి శాలివాహన సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: పేరేపి ఈశ్వర్ (విజయవాడ తూర్పు, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ వడ్డెర సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్: మల్లెల ఈశ్వరరావు ( గుంటూరు పశ్చిమ, టీడీపీ)
ఆంధ్రప్రదేశ్ అగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్: మాలేపాటి సుబ్బానాయుడు (కావలి, టీడీపీ)

**మిత్రపక్షాలకు కీలక పదవులు**

కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీలకు కూడా పలు నామినేటెడ్ పదవుల్లో స్థానం కల్పించారు.

ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్: పసుపులేటి హరి ప్రసాద్ (తిరుపతి, జనసేన)
ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి సహకార సంస్థ : లీలాకృష్ణ (మండపేట, జనసేన)
ఆంధ్రప్రదేశ్ లైవ్‌స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ: రియాజ్ (ఒంగోలు, జనసేన)
ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్: సోల్ల బోజ్జి రెడ్డి (రంపచోడవరం, భాజపా)

ఈ నియామకాల ద్వారా వివిధ సామాజిక వర్గాలకు, పార్టీలకు చెందిన నేతలకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలుస్తోంది. రానున్న రోజుల్లో మరిన్ని నామినేటెడ్ పదవుల భర్తీ జరిగే అవకాశం ఉందని సమాచారం.

### పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు

# ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కాల్పుల విరమణ ఒప్పందం వంటి అంశాలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపక్షాల ఏకగ్రీవ అభ్యర్థనను పునరుద్ఘాటిస్తున్నాను. ప్రజలు, వారి ప్రతినిధులు ఈ విషయాలపై చర్చించడం చాలా ముఖ్యం. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో మనందరి సామూహిక సంకల్పాన్ని ప్రదర్శించడానికి కూడా ఇది ఒక అవకాశంగా ఉపయోగపడుతుంది. ఈ డిమాండ్‌ను మీరు తీవ్రంగా, వేగంగా పరిశీలిస్తారని విశ్వసిస్తున్నాను" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు. అటు, తాను గత ఏప్రిల్ 28న కూడా పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలని కోరిన విషయాన్ని మల్లికార్జున ఖర్గే తన లేఖలో గుర్తు చేశారు. "తాజా పరిణామాల దృష్ట్యా, పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్, మొదట వాషింగ్టన్ డీసీ నుంచి, ఆ తర్వాత భారత్, పాకిస్థాన్ ప్రభుత్వాల నుంచి వెలువడిన కాల్పుల విరమణ ప్రకటనలపై చర్చించడానికి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్న అన్ని ప్రతిపక్ష పార్టీల ఏకగ్రీవ అభ్యర్థనను లోక్‌సభ ప్రతిపక్ష నేత ఇప్పటికే మీకు తెలియజేశారు. రాజ్యసభ ప్రతిపక్ష నేతగా నేను ఈ అభ్యర్థనకు మద్దతు ఇస్తున్నాను. మీరు అంగీకరిస్తారని నమ్ముతున్నాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఇదిలావుండగా, ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరిన నేపథ్యంలో, అమెరికా మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ శనివారం ప్రకటించడం గమనార్హం. "అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ప్రకటించడానికి సంతోషిస్తున్నాను. ఇరు దేశాలు విజ్ఞత ప్రదర్శించినందుకు అభినందనలు" అని ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' ఖాతాలో పోస్ట్ చేశారు. అనంతరం అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఈ విషయాన్ని ధృవీకరిస్తూ, ఇరు దేశాల నాయకత్వాలను అభినందించారు. అయితే కాల్పుల విరమణ ప్రకటనల్లో భారత్ ఎక్కడా ట్రంప్ పేరును గానీ, అమెరికాను గానీ ప్రస్తావించకపోవడం గమనార్హం.

# ఎప్‌సెట్‌లో అబ్బాయిల హవా

హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:** ఇంజనీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన తెలంగాణ ఎప్‌సెట్-2025లో అబ్బాయిలు సత్తా చాటారు. ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో అంతా బాలురే నిలిచారు. అగ్రికల్చర్, ఫార్మసీలోనూ టాప్-10లో తొమ్మిది ర్యాంకులను వారు కైవసం చేసుకున్నారు. ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డి తన నివాసం లో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈసారి ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్షకు 2,07,190 మంది విద్యార్థులు హాజరు కాగా.. 1,51,779 మంది (73.26్న) ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్, ఫార్మసీలో 81,198 మంది హాజరు కాగా, 71,309 మంది విద్యార్థులు (87.82్న) అర్హత సాధించారు. ఇంజనీరింగ్ విభాగం లో టాప్-10 ర్యాంకుల్లో మొదటి మూడు ర్యాంకులూ ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విద్యార్థులకే దక్కాయి. వీరిలో పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం గుణానుపురం గ్రామానికి చెందిన పల్లా భరత్‌చంద్ర 150.05 మార్కులతో టాపర్‌గా నిలిచాడు. నంద్యాల జిల్లా కోనాపురం గ్రామానికి చెందిన ఉడగండ్ల రామచరణ్‌రెడ్డి 148.28 మార్కులతో రెండో ర్యాంకు సాధించాడు. ఇతడు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండ లం మాదాపూర్‌లో ఇంటర్మీడియట్ చదివాడు. కాగా, విజయనగరం జిల్లాకు చెందిన పమ్మిన హేమసాయి సూర్య కార్తీక్ 147.08 మార్కులతో మూడోస్థానం పొందాడు. కాగా, ఫార్మసీ, అగ్రికల్చర్‌లో హైదరాబాద్‌కు చెందిన సాకేత్‌రెడ్డి 141.68 మార్కులతో టాపర్‌గా నిలవగా, కరీంనగర్ విద్యార్థి సబ్బాని లలిత్ వరేణ్య 140.47 మార్కులతో రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన చాడ అక్షిత్ 140 మార్కులతో మూడో ర్యాంకు సాధించారు. ఎప్‌సెట్‌లో రెండు విభాగాల్లోనూ అమ్మాయిల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా నమోదైంది. ఇంజనీరింగ్ విభాగంలో బాలురు 72.79%, బాలికలు 73.88% మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక అగ్రికల్చర్, ఫార్మసీలో బాలురు 86.29%, బాలికలు 88.32్న ఉత్తీర్ణత సాధించారు. కాగా, మొత్తం ఫలితాల్లో గత మూడేళ్లతో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం తగ్గింది. 2024లో ఇంజనీరింగ్‌లో ఉత్తీర్ణత 74.98 శాతం నమోదు కాగా, 2023లో 80.34%, 2022లో 80.42% ఉంది. అగ్రికల్చర్, ఫార్మసీలో 2024లో 89.67%, 2023లో 86.31%, 2022లో 88.34 శాతం నమోదైంది.

# ఉల్లంఘిస్తే ఊరుకోవద్దు

(మొదటి పేజీ తరువాయి)

భారత్ జరిపిన దాడుల్లో ర హిమ్యార్ ఖాన్ వైమానిక స్థావరం రన్‌వే పూర్తిగా నేలమట్టమయినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. మరోవైపు ఆపరేషన్ సిందూర్ ఇంకా పూర్తిగా ముగియలేదని కూడా స్పష్టం చేశాయి. 'బహవాల్‌పూర్‌లోని జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ ప్రధాన కార్యాలయాన్ని నేలమట్టం చేశాం. పాకిస్థాన్‌ను భారీగా, బలంగా, అత్యంత సుదూర ప్రాంతాల్లో దెబ్బతీశాం. అటువైపునుంచి బుల్లెట్లతో దాడి చేస్తే.. మనం బాంబులతో సమాధానం చెప్పాం. బహవల్‌పూర్‌తో పాటు మురుద్కే, ముజఫరాబాద్ ఉగ్రవాద కేంద్రాలను నేలమట్టం చేశాం. మే 10న పాకిస్థాన్ దాడికి ప్రతిస్పందనగా అగ్నివర్షం కురిపించాం. మొత్తం 8 స్థావరాలు లక్ష్యంగా దాడులు చేశాం' అని ప్రభుత్వ వర్గాలు మీడియాకు వెల్లడించాయి.

**ఎవరి మధ్యవర్తిత్వం మాకు అవసరం లేదు**

కశ్మీర్ విషయంలో భారత్‌కు ఒక స్పష్టమైన వైఖరి ఉంది. పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను అప్పగించడం మినహా మరో విషయం లేదు. అంతకు మించి మాట్లాడేది లేదు. ఉగ్రవాదుల అప్పగింతపై వాళ్లు మాట్లాడితే మేమూ మాట్లాడుతాం. మరో విషయంపై మాట్లాడే ఉద్దేశం మాకు లేదు. ఇందులో ఎవరి మధ్యవర్తిత్వాన్ని మేము కోరుకోవడం లేదు. ఎవరూ మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరమూ లేదు' అని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. ఆపరేషన్ సిందూర్ ద్వారా మూడు లక్షాలను సాధించినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. సైనికంగా, రాజకీయంగా, మానసికంగా పాక్‌ను దెబ్బకొట్టినట్లు తెలిపాయి. ప్రతి రౌండ్‌లోనూ పాక్ పరిస్థితి మరింత దిగజారిందని, భారత్ చేతిలో ఓటమి పాలయిందని వెల్లడించింది. పాకిస్థాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయగా, ఇక పోరాడలేమని దాయాది దేశం తెలుసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

**నేడు హాట్‌లైన్‌లో భారత్‌పాక్ చర్చలు**

భారత్ పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. కాల్పుల విరమణకు అంగీకరించిన ఇరు దేశాల డిజిఎంఓలు తదుపరి అంశాలపై ఈ నెల 12న మరో దఫా చర్చలు జరపాలని నిర్ణయించారు కూడా. కాగా ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో ఇరు దేశాల డైరెక్టర్ జనరల్ మిలిటరీ ఆపరేషన్స్( డిజిఎంఓ)లు పాల్గొననున్నారు. కాల్పుల విరమణ కొనసాగింపు, ఉద్రిక్తతలు తగ్గించడం వంటి అంశాలు చర్చల్లో ప్రస్తావనకు రావచ్చని తెలుస్తోంది.



# అమరుడా ఇక సెలవ్

అనంతపురం మే 11 **ప్రజావినికిడి:** దేశం రక్షణలో సరిహద్దులో పాకిస్థాన్ ఉగ్రమూకలతో పోరాడుతూ అమరుడైన వీరజవాన్ మురళీనాయక్ అంత్యక్రియలు తీవ్ర భావోద్వేగాల మధ్య జరిగాయి. 'యుద్ధంలో నేలకొరిగిన ఓ అమరుడా.. ఇక నీకు సెలవు' అంటూ జిల్లా నలుమూలల నుంచీ వచ్చిన వేలాది మంది అంతిమయాత్రలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు. శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్లితండాలోని సొంత వ్యవసాయ క్షేత్రంలో వీరజవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలను ప్రభుత్వ లాంఛనాలతో ఆదివారం నిర్వహించారు. వీరజవాన్ పార్థివ దేహంపై కప్పిన జాతీయ జెండాను, అతడి దుస్తులను తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సమయంలో మురళీనాయక్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. వారిని ఓదార్చడం ఎవరితరమూ కాలేదు. అంతకు ముందు తమ కుమారుడి పార్థివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తూనే... జై హింద్ అంటూ బరువెక్కిన హృదయాలతో ఆ తల్లిదండ్రులు సెల్యూట్ చేయడం అక్కడున్నవారిని మరిం త భావోద్వేగానికి గురి చేసింది. జాతీయ జెండాను గాల్లో ఊపు తూ, ఉద్వేగంతో 'భారత్ మాతాకీ జై... మురళీనాయక్ అమర్ రహే' అంటూ పెద్దపెట్టున జనం నినదించారు. గిరిజన సంప్రదాయ పద్ధతిలో మురళీనాయక్ అంత్యక్రియలను పూర్తి చేశారు.

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఓదార్పు**

వీరజవాన్ మురళీ నాయక్ పార్థివ దేహంపై ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళుల ర్పించారు. సెల్యూట్ చేశారు. మురళీనాయక్ తల్లిదండ్రులను ఓదార్చారు. బోరున విలపిస్తున్న ఆ సైనికుడి తల్లి జ్యోతిబాయిని తన పక్కనే కూర్చోబెట్టుకుని కన్నీళ్లు తుడిచారు. ఇదే సందర్భంలో ఆ సైనికుడి తండ్రి శ్రీరామ నాయక్ చెప్పిన మాటలు పవన్ కల్యాణ్‌తోపాటు అక్కడున్న వారందరికీ కళ్లు చెమర్చేలా చేశాయి. 'రేయ్ మురళీ... పవన్ కల్యాణ్ సార్ వచ్చి కుర్చున్నారు. లేచి సార్‌కు సెల్యూట్ కొట్టు మురళీ... ఒక సారి పవన్ సార్‌ను చూడు మురళీ' అంటూ బోరుమన్నారు. పవన్ కల్యాణ్ ఆయనను సముదాయించి ఓదార్చారు.

**అండగా నిలిచిన ప్రభుత్వం.. పవన్**

ప్రభుత్వం తరఫున మురళీ నాయక్ కుటుంబానికి రూ.50 లక్షలు, 5 ఎకరాల భూమి, 300 గజాల ఇంటి స్థలం, వీరజవాన్ తండ్రి శ్రీరాం నాయక్‌కు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. పవన్ కల్యాణ్ వ్యక్తిగతంగా రూ.25 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. సొంత భూమిలో మురళీ నాయక్ అంత్యక్రియలు నిర్వహించిన నేపథ్యంలో, అక్కడ స్థూపం ఏర్పాటుకు నిర్ణయించామని, జిల్లా కేంద్రంలో వీరజవాన్ మురళీ నాయక్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. కాగా, గ్రామస్థుల కోరిక మేరకు అమర జవాన్ మురళీ నాయక్ స్వగ్రామం కళ్లి తండా పేరును ఇకపై మురళీ నాయక్ తండాగా మార్చునున్నట్లు మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు.

# స్పీడ్‌గా రిజిస్ట్రేషన్లు

హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:** ప్రజల సమయాన్ని ఆదా చేసేందుకు, రిజిస్ట్రేషన్ ప్రక్రియ ను మరింత వేగవంతం చేసేందుకు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలకు స్వీకారం చుట్టామని రెవిన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆస్తుల రిజిస్ట్రేషన్ కు వచ్చే కొనుగోలు దారులు, అమ్మకం దారులు గంటల తరబడి చెట్ల కింద నిరీక్షించాల్సిన పరిస్థితిని మార్చుతూ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆధునికీకరించడమే కాక, స్లాట్ బుకింగ్ విధానాన్ని దశలవారీగా అమలులోకి తీసుకు వస్తున్నామని ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే గత నెల పదవ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా 22 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ అమలు చేశామని, అక్కడ విజయవంతం కావడంతో ఈ నెల 12 నుంచి మరో 25 సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో అమలు చేయనున్నట్లు ప్ర కటించారు. వచ్చే నెల చివరినాటికి రాష్ట్రంలోని 144 సబ్- రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురావడానికి చర్యలు తీ సుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన, సమర్థమైన సేవలందించడమే లక్ష్యంగా సంస్కరణలు తీసుకురావడమే కాకుండా వాటిని అమలు చేయవలసిన బాధ్యత అధికారులదే స్పష్టం చేశారు.

సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లు : పని ఒత్తిడి ఎక్కువగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సులభతరం చేయడానికి, 48 స్లాట్స్ కన్నా ఎక్కువ స్లాట్స్ అవసరం ఉన్న కార్యాలయాల్లో ఇప్పుడు ఉన్న సబ్ రిజిస్ట్రార్లకు తోడుగా అదనపు సబ్ రిజిస్ట్రార్లను నియమిస్తామని, ఇప్పటికే ప్రయోగాత్మకంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కుత్బుల్లాపూర్ కార్యాలయంలో అదనంగా ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు , సిబ్బందిని నియమించడం జరిగిందని, విజయవంతమైన ఈ విధానాన్ని ఉప్పల్, మహేశ్వరం, మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ప్రవేశపెడుతూ అదనంగా ఒక్కొక్క సబ్ రిజిస్ట్రార్ ని నియమించడం జరుగుతుందని తెలిపారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని దృష్టిలో పెట్టుకుని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను పునర్వవస్థీకరణ చేస్తున్నామని, ఇందులో భాగంగా అధిక రద్దీ, తక్కువ రద్దీ ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిని విలీనం చేసి పని భారాన్ని సమానం చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని , ఇందులో భాగంగా ఇప్పటికే రంగారెడ్డి జిల్లాలోని చంపాపేట, సరూర్ నగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికార పరిధి విలీనం విజయవంతం కావడంతో షాద్ నగర్, ఫారూక్ నగర్, సిద్దిపేట, సిద్దిపేట (రూరల్) విలీనం చేయడం జరిగిందన్నారు. స్లాట్ బుకింగ్ అమలు కానున్న కార్యాలయాలు ఇవే : హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు, హైదరాబాద్ ఆర్.ఓ. ఆఫీసు సౌత్ , నారపల్లి, ఘట్కేసర్, మల్కాజిగిరి, ఉప్పల్, కాప్రా, బీబీనగర్, సిద్దిపేట్, సిద్దిపేట్ రూరల్, గజ్వేల్, మంచిర్యాల, పెద్దపల్లి, వరంగల్ ఆర్.ఓ. ఆఫీసు, జనగాం, ఘన్పూర్, నర్సంపేట, కల్వకుర్తి, నారాయణపేట, మహేశ్వరం, రంగారెడ్డి ఆర్.ఓ. ఆఫీసు, షాద్ నగర్, ఫరూక్ నగర్ , వనస్థలిపురం, శేరిలింగంపల్లి కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ సోమవారం నుంచి అమలు కానుంది.

# పుష్కరాలకు సర్వం సిద్ధం

భూపాలపల్లి మే 11 **ప్రజావినికిడి:** త్రి లింగ క్షేత్రాల్లో ఒకటిగా ప్రసిద్ధిగాంచిన ప్రముఖ శైవ క్షేత్రం, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రంలో ఈ నెల 15నుండి 26వరకు 12 రోజులపాటు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. ఈ పుష్కర మహొత్సవాలకు రాష్ట్ర ప్రభు త్వం సకల ఏర్పాట్లు చేస్తోంది. కాళేశ్వరం వద్ద గోదావరి నది, ప్రాణహిత నది కలువనుంది. అక్క డే అంతర్వాహిణిగా సరస్వతి నది కలుస్తుంది. అందువల్ల ఈ ప్రాంతాన్నే పవిత్ర సంగమంగా భా విస్తారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి భారీగా భక్తులు వచ్చే అవకాశం ఉండడం తో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏ ర్పాట్లను సిద్ధం చేస్తున్నారు. పుష్కర పనుల ఏర్పాట్లను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటిశాఖ మంత్రిశ్రీధర్‌బాబు, దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం నిత్యం సమీక్షలు, పనుల పరిశీలించి, త్వరితగతిన ఏర్పాట్ల పూర్తికి చర్యలు తీసుకుంటున్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఒక మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. దేశంలోని భక్తులందరూ పుష్కరాలకు చేరుకోవడానికి ఈ యాప్‌లో చూడవచ్చు. ఈవిధంగా ఈ మొబైల్ అప్లికేషన్ పుష్కరాలకు వచ్చే భక్తులకు సమగ్ర సమాచారాన్ని ఒక్క క్లిక్‌తో అందిస్తూ వారి ప్రయాణాన్ని మరింత సులభతరం చేసింది.

పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.25 కోట్ల నిధులతో పనులు చేపట్టారు. నూతనంగా సరస్వతి ఘాట్‌ను నిర్మించారు. ఘాట్ వద్ద 20 అడుగుల సరస్వతి మాత నూతన విగ్రహం ఏర్పాటు చేశారు. సాధారణ ఘాట్ వద్ద నూతన కమాన్‌ను నిర్మిస్తున్నారు. కాళేశ్వర ప్రధాన ఆలయం వద్ద ముందు భాగాన్ని మొత్తం సిసితో నిర్మించారు. ప్రత్యేక ముగుదొడ్లు, దుస్తుల మార్పిడి గదుల నిర్మాణం. చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. బస్‌స్టాండ్ నుండి త్రివేణి సంగమంనకు వెళ్లేందుకు రోడ్లు నిర్మించారు. భక్తులు తిరిగే ప్రాంతంలో విద్యుత్ సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తున్నారు. పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌డబ్లూఎస్ ఆధ్వర్యంలో పనులు చేపడుతున్నారు.

**12 రోజులు ప్రత్యేక పూజలు**

కాళేశ్వర ముక్తీశ్వర క్షేత్రంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా వివిధ పీఠాధిపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. 12 రోజులు యాగాలు, తొలిసారిగా నదిలో హారతులు ఇవ్వనున్నారు. 15న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హారతిలో పాల్గొని, ఆలయాన్ని దర్శించుకొని నూతన సరస్వతి మాత విగ్రహాన్ని ప్రారంభించనున్నారు. 12 రోజుల పాటు అశేష భక్తజనం పుష్కర స్నానాలు ఆచరించనున్నారు.

# పి.ఆర్.చంద్ర యాదవ్‌కు రాజ్యసభలో అవకాశం దక్కేనా ?

## సేవా నిబద్ధత అనుభవం రాహుల్ గాంధీతో సాన్నిహిత్యం కలిసి వచ్చే కీలక అంశాలు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):11మే**
తెలంగాణ కాంగ్రెస్ రాజకీయాల్లో నిస్వార్ధ సేవా దృక్పథంతో సుదీర్ఘకాలంగా పనిచేసిన ప్రముఖ నాయకుడు పి.ఆర్. చంద్ర యాదవ్ పేరు, తాజాగా ఖాళీ అవుతున్న రాజ్యసభ స్థానాల భర్తీ లో కీలకంగా వినిపిస్తోంది. నియమ నిబంధనలకు కట్టుబడి,పార్టీలో పలు బాధ్యతలు నిర్వహించి,క్షేత్ర స్థాయిలో పార్టీ బలపడేలా చేసిన ఆయనకు జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీతో ఆయనకు ఉన్న సన్నిహిత సంబంధం, ప్రస్తుతం ఆయనకు మరింత బలం చేకూర్చుతోంది.రాహుల్ గాంధీ పాదయాత్రల సమయంలో పి.ఆర్. చంద్ర యాదవ్ అనుసరించిన క్రమశిక్షణ,నిజాయితీ, ప్రజలతో నేరుగా మమేకమైన తీరు పార్టీ అధిష్టానానికి నచ్చిన అంశాలుగా పేర్కొనబడుతున్నాయి. వయస్సుతో పాటు



అనుభవాన్ని సమతూకంగా సమర్పించగల నేతగా ఆయనను పార్టీ ఆవశ్యకతగా భావిస్తోంది.

ఇదిలా ఉంటే, దేశవ్యాప్తంగా బీసీ కుల గణనపై దృష్టి పెడుతున్న కాంగ్రెస్ పార్టీ, సామాజిక న్యాయాన్ని ప్రధాన అజెండాగా ఎత్తి చూపుతోంది.ఈ నేపథ్యంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నదే ప్రస్తుతం పార్టీ దృష్టి. ఇది పి.ఆర్.చంద్ర యాదవ్‌కు అనుకూలంగా పనిచేసే మరో ప్రధాన అంశంగా మారింది. బీసీ వర్గానికి చెందిన వారిలో సుదీర్ఘ అనుభవం కలిగిన, నిబద్ధత కలిగిన నేతగా ఆయనకు రాజ్యసభ అవకాశం దక్కటం తథ్యప్రాయమేనన్నది తాజా రాజకీయ విశ్లేషణ..ఈ అన్ని అంశాలు అనుభవం,రాహుల్ గాంధీకి అత్యంత సమీపత,బీసీలకు ప్రాధాన్యం ఇచ్చే సమయస్ఫూర్తి %-% కలసి వచ్చి పి.ఆర్. చంద్ర యాదవ్‌కు రాజ్యసభ సభ్యత్వం రూపంలో గౌరవప్రదమైన అవకాశం కలిగే దిశగా సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవం



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):మే11,**రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పెట్ లోని కేసరి గుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవంను వైభవంగా నిర్వహించారు.ఈ కల్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఆలయంలో ఉదయం నుండి ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించి అనంతరం స్వామి వారి కల్యాణ కార్యక్రమంను నిర్వహించారు.ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా స్వామి వారి కల్యాణ మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.కోరిన కోరికలు తీర్చే లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులు గ్రామ ప్రజలందరికీ ఉండాలన్నారు.స్వామి వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని తెలిపారు.

# పెంజర్లలో అనంత పద్మనాభుడి కళ్యాణ మహోత్సవం

**ముఖ్యఅతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి**

**పార్టీలకు అతీతంగా భక్తులందరూ స్వామివారి కళ్యాణంలో పాల్గొనాలి**

**మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి**



ప్రజావినికిడి,(కొత్తూరు):
శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అనంతపద్మనాభ స్వామి కళ్యాణం రేపు ఉదయం 10 గంటలకు పెంజర్లలో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌల్లపల్లి ప్రతాప్ రెడ్డి హాజరుకానున్నారు.పార్టీలకు అతీతంగా భక్తులందరూ స్వామివారి కళ్యాణంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి కోరారు.

# పేద ప్రజల ఆకలి తీర్చేందుకే సన్నబియ్యం పంపిణీ

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాల ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.నందిగామ మండలంలోని వెంకమ్మ గూడ గ్రామంలో చిర్ర నర్సింహులు ఇంట్లో భోజనం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ధనికులతో సమానంగా పేదలకు కూడా సన్న బియ్యం అందించాలనే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు.సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందులో ఇండ్లు,రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,మాజీ సర్పంచ్ రజనిత, వీరేందర్ గౌడ్,మాజీ ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,దేపల్లె కుమార్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పసుల బుచ్చయ్య,ఎం అంజం కుమార్ గౌడ్, సాములయ్య,కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డే శీను,గుండాల వేణు,రాజశేఖర్, దేవేందర్,వడ్డే కృష్ణ,ఆవుల శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికారం దిశగా కదం తొక్కుతున్న మహిళలు

## ఫరూక్ నగర్ మండల జాతీయ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు జక్కుల జలజ ఆధ్వర్యంలో కందివనం గ్రామంలో గ్రామ కమిటీల ఎన్నిక

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఫరూక్నగర్ మండలం కందివనం గ్రామంలో ఏర్పాటు చేసిన జాతీయ బీసీ సేన మహిళా కమిటీ ల ఎన్నిక కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్,జిల్లా నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు అనంతరం నియోజకవర్గ కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్,బీసీ సేన ఫరూక్నగర్ అధ్యక్షుడు మేకల వెంకటేష్ నియోజకవర్గ మహిళా నాయకురాలు స్రవంతి సరస్వతి కలిసి గ్రామ కమిటీల ఏర్పాటు చేసి నియామక పత్రాలను సంబంధిత కమిటీలకు అందజేయడం జరిగింది.కమిటీ 1. అక్షరాలుగా కావాలి అనురాధ
ప్రధాన కార్యదర్శిగా జట్టిగారి యాదమ్మ మరో 10 మంది కమిటీ సభ్యులను అదేవిధంగా కమిటీ 2. మహిళా అధ్యక్షురాలుగా మల్కాపురం అండలు ప్రధాన కార్యదర్శిగా కావాలి అనురాధతో పాటు ఎన్నుకోవడం జరిగింది.అనంతరం కమిటీని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ, మహిళలు ఆర్థిక విద్య సామాజిక రాజకీయ రంగాలలో రాణించి



సమాజ ఉన్నతికి పాటుపడే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు బీసీలు వెనుకబాటుతనానికి గ్రామాలలో అవగాహనరాహిత్యం వల్లనే అభివృద్ధికి నోచుకోవడం లేదని అందరూ సంఘటితంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అని అన్నారు ప్రతి మహిళ ప్రతిబిసి రాజ్యాధికారం దిశగా ఆలోచించి అడుగులు వేయాలి అన్నారు. ఐకమత్యంతోనే అందలం ఎక్కువ గల శక్తి బీసీలకు ఉందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమం చేయడం జరిగింది.

# రాష్ట్రంలో జాతీయ రహదారుల విస్తరణకు కేంద్రం కృషి

## : కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:** స్వదేశీ సాంకేతికత ఆధారంగా ఆత్మనిర్భర్ భారత్‌ను నిర్మించేందుకు కొత్త ఆవిష్కరణల దిశగా కృషి చేస్తామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఆదివారం జాతీయ సాంకేతిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా భారతదేశానికి అసాధారణమైన సాంకేతికతను అందించిన ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పోఖ్రాన్ అణు పరీక్షల వెనక ఉన్న శ్రమను కొనియాడారు. ఇది మన దేశ శాస్త్రీయ సామర్థ్యాన్ని, సంకల్పాన్ని చాటిన అసాధారణ ఘట్టమని కిషన్‌రెడ్డి ప్రశంసించారు.
తెలంగాణ అభివృద్ధి కోసం మోదీ ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించి రహదారుల విస్తరణ చేపట్టిందని తెలిపారు. 2014 నుంచి రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి కోసం రూ. 31,000 కోట్లు కేటాయించిందని చెప్పారు. ఈ నిధులతో రాష్ట్ర వ్యాప్తంగా 2,722 కి.మీ. జాతీయ రహదారుల నిర్మాణం, మరో 2,526 కి.మీ. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా ఉన్నతీకరణ చేశామని వెల్లడించారు. భవిష్యత్‌లో భారతమాల పరియోజన మొదటి దశలో రూ.38,297 కోట్ల భారీ బడ్జెట్‌తో రాష్ట్ర వ్యాప్తంగా మరో 1,719 కి.మీ. జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తామని

# సౌదీ' బాధితుడికి అండగా కెటిఆర్



హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:**
జీవనోపాధి కోసం గల్ఫ్ వెళ్లిన రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం, మండెపల్లి గ్రామానికి చెందిన మంద మహేశ్ అనే యువకుడు కంపెనీ బస్సులో పనికి వెళుతుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ఆ ప్రమాదంలో 9 మంది ప్రాణాలు కోల్పోయాయినా మహేశ్ మాత్రం బతికినప్పటికీ తీవ్ర గాయాలతో ఇబ్బందుల్లో ఉన్నాడు. ప్రస్తుతం అక్కడి జుబెయిల్ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. డబ్బులు లేక సరైన వైద్యం అందక అతని పరిస్థితి విషమంగా మారుతోంది. ఈ విషయం తెలుసుకున్న సిరిసిల్ల ఎంఎల్ఏ కెటిఆర్ మండెపల్లి గ్రామంలోని మహేశ్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబానికి భరోసా ఇచ్చారు. అధైర్యపడొద్దని, అండగా ఉంటానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సౌదీలో చికిత్స పొందుతున్న మహేశ్‌తో వీడియో కాల్ ద్వారా ఆయన మాట్లాడారు.
'అధైర్య పడొద్దు ..నాలుగు ఐదు రోజుల్లోనే సొంత ఖర్చులతో నిన్ను స్వస్థలానికి తీసుకువస్తాను..'అని భరోసా ఇచ్చారు. వెంటనే సౌదీలో ఉన్న పార్టీ ప్రతినిధులు తెలిసిన వారిని జుబెయిల్ ఆసుపత్రికి పంపించి మహేశ్‌కు అండగా ఉండేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. అంత తీవ్ర ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహేశ్ ధైర్యంగా ఉండాలని, కుటుంబం కోసం బలంగా ఉండాలని ఆకాంక్షించారు. మహేశ్‌కు అవసరమైన వైద్య ఖర్చులు, విమాన ప్రయాణ ఖర్చులు తానే భరిస్తానని, ఆ కుటుంబానికి అన్నివిధాలుగా ఆదుకుంటామని తెలిపారు. స్వస్థలానికి వచ్చే ప్రక్రియలో అవసరమైన అధికారిక కార్యక్రమాల సమన్వయం కోసం తెలంగాణ ఎన్ఆర్ఐ శాఖ, విదేశాంగ శాఖ అధికారులకు లేఖ రాశారు.

## టి ఎస్ ఎంసెట్ లో షాద్ నగర్ విజ్ఞాన్ కాలేజ్ విద్యార్థిని

# చందనకు 1500 టాప్ ర్యాంక్

**కళాశాల ప్రిన్సిపల్ వి.విశ్వనాథ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన విద్యార్థిని చందన..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**ఆదివారం రోజు విడుదలైన తెలంగాణ ఎంసెట్ ఫలితాల్లో షాద్ నగర్ విజ్ఞాన్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని ఆర్.చందన 1500 టాప్ ర్యాంకు సాధించి తన ప్రతిభను చాటారు. బైపీసీ రెండవ సంవత్సరం చదువుతున్న చందన ఈ విజయానికి కాలేజ్ యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి ఆమెను ప్రత్యేకంగా అభినందించి స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడిన చందన "నాకు ఈ ర్యాంక్ రావడానికి నిరంతరంగా ప్రోత్సహించిన నా విద్యాప్రతిష్టానం మరియు అధ్యాపక బృందానికి ప్రిన్సిపాల్ వి.విశ్వనాథ్ గార్లకు నా ప్రత్యేక ధన్యవాదాలు,అంటూ చెప్పారు. విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో షాద్ నగర్ విజ్ఞాన్ కాలేజ్ మరోసారి తమ కృషిని రుజువు చేసుకుంది.



# జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంతోనే

# సికింద్రాబాద్ జోన్ అస్తవ్యస్తం..

**ఫిర్యాదు చేసిన చర్యలు ఉండవా.? సుధాకర్..**

**సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలను పట్టించుకోని డిసి..**

**చైన్ మెన్ ల కనుసైగల్లోనే జోరుగా అక్రమ నిర్మాణాలు..**

**కోర్టు స్టే పేరుతో కాలక్షేపం చేస్తున్న ఏసీపీ,డిసి..**

**లంచాలు అంటేనే టౌన్ ప్లానింగ్ విభాగంగా మార్చిన అవినీతి అధికారులు..**



**ప్రజావినికిడి,(సికింద్రాబాద్):**

జిహెచ్ఎంసి లో టౌన్ ప్లానింగ్ విభాగం అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిందని సుధాకర్ ఆరోపించారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న ఆరు జోన్లలో జోనల్ కమిషనర్ల సహకారంతోనే అనేక అవినీతి అక్రమాలు జరుగుతున్నాయని జోనల్ కమిషనర్లు లంచాలకు ఆశపడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని ఫిర్యాదులు ఇచ్చిన స్పందించడం లేదంటే ఎంత తీవ్రస్థాయిలో జోనల్ కమిషనర్ల పరిధిలో అవినీతి అక్రమాలు జరుగుతున్నాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్థం చేసుకోవాలన్నారు. అవినీతి అంటేనే మున్సిపల్ శాఖ అన్నట్లుగా గత కెసిఆర్ ప్రభుత్వం మార్చేశారని ప్రస్తుతం అదే పద్ధతి కొనసాగుతుందన్నారు. ఇక సికింద్రాబాద్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాలను అడ్డుకట్ట వేయడంలో ఉన్నత అధికారులు పూర్తిగా విఫలం చెందారని ఫిర్యాదులు ఇచ్చి ప్రజలు అలసిపోతున్నారు తప్ప అధికారులలో కొంచెం చలనం కూడా లేదన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్,జోనల్ కమిషనర్లు పూర్తిగా బాధ్యత రాహిత్యంతో విధులు నిర్వహిస్తున్నారని ఫిర్యాదులు చేసిన వాటిని కూడా పట్టించుకోవడం లేదంటే ఇక అధికారులు ఏం విధులు నిర్వహిస్తున్నారో వాళ్ళకే తెలియాలన్నారు. కేవలం అనుమతులు ఇచ్చి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడమే టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీ గా మారిపోయిందని సుధాకర్ మండిపడ్డారు. సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఇన్చార్జి ఏసిపి కి డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావు కు జోనల్ కమిషనర్ రవి కిరణ్ కు ఫిర్యాదు చేసిన అసలు పట్టించుకోకపోవడం వెనక లంచాలే కారణమా.? అని ఆయన ప్రశ్నించారు. జిహెచ్ఎంసి నియమ నిబంధనలను అడ్డం పెట్టుకుని చైన్ మెన్ నుండి జోనల్ కమిషనర్ వరకు లంచాలు తీసుకుంటున్నారని అందుకోసమే అక్రమ నిర్మాణాలపై ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.సాక్షాత్ డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న తార్నాక డివిజన్లోని రహదారిపై రెండు అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని రెసిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలతో పాటు అక్రమ అంతస్తులు నిర్మిస్తున్న గత ఆరు నెలల నుండి ఫిర్యాదులు చేస్తే సికింద్రాబాద్ సర్కిల్ ఇన్చార్జి ఏసిపి బాల శ్రీనివాస్ సిబ్బంది అసలు పట్టించుకోవడంలేదని కోర్టు స్టే తొలగించకుండా లంచాలు తీసుకుని స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు టౌన్ ప్లానింగ్ అధికారులు భారీగా అవినీతికి అక్రమాలకు పాల్పడుతూ కోట్లు గడిస్తున్నారని మండిపడ్డారు. అందరూ అవినీతి చేసుకుంటూ పోతే ఇక ప్రభుత్వా నియమ నిబంధనలు ఎందుకని వాటిని కాగితాలకే పరిమితం చేయడానికా అని ఆయన ప్రశ్నించారు.






అన్నారు.సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో బౌద్ధ నగర్, సీతాఫల్ మండి, తార్నాక,మెట్టుగూడ, అడ్డగుట్ట డివిజన్లో అనేక అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని ఎన్ని ఫిర్యాదులు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిప్యూటీ మేయర్ డివిజన్లోనే ఇంత అవినీతి అక్రమాలు జరిగితే ఇక సాధారణ డివిజన్ ల పరిస్థితి ఎంత అధ్వానంగా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. అందరూ లంచాలు తీసుకోవాలనుకుంటే ఇక జిహెచ్ఎంసి నిబంధనలు ఎందుకన్నారు.జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడంలో పూర్తిగా విఫలం చెందారని ట్విట్టర్ లో ఫిర్యాదు చేసిన సీఎం కార్యాలయం కూడా స్పందించకపోవడంతో అవినీతి అక్రమాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

### డిప్యూటీ,జోనల్ కమిషనర్ల వైఫల్యం తోనే..

సికింద్రాబాద్ జోన్ పరిధిలోని ఉన్న సర్కిలలో డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ నిర్లక్ష్యంతోనే అక్రమ నిర్మాణాలు భారీగా జరుగుతున్నాయని ప్రభుత్వాదానికి భారీగా గండి పడుతుందని పత్రికల్లో కథనాలు వచ్చిన,ప్రజలు ఫిర్యాదు చేసిన డిప్యూటీ కమిషనర్ జోన్ కమిషనర్ కేవలం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫార్వర్డ్ చేసి చేతులు దులుపుకుంటున్నారు తప్ప ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు ఏసీపిలను ప్రశ్నించడం లేదన్నారు.డిప్యూటీ కమిషనర్లు,ఏసీపీలు ఏకమై అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ లంచాలే పరమావధిగా డ్యూటీ నిర్వహిస్తున్నరని

### లాలాపేట రహదారిపైనే..

సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ ఏసీపీ బాల శ్రీనివాస్ ఇన్చార్జ్ అధికారి కావడంతో సికింద్రాబాద్ సర్కిల్ ని గాలికి వదిలేసి వచ్చిన లంచాలను జేబులో పెట్టుకోవడమే ఆయన డ్యూటీగా మార్చుకున్నారని సుధాకర్ఆరోపించారు. కూల్చివేతలు చేయకుండా పోలీసులు ప్రొటెక్షన్ ఇస్తాలేరు అనడం విడ్డూరంగా మారిందని అనేక అక్రమ నిర్మాణాలకు నోటీసులు పూర్తిగా ఇచ్చి ఎందుకు కూల్చివేయడం లేదని లంచాలు తీసుకున్నారు కాబట్టే కూల్చివేతలు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించి అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని సుధాకర్ కమిషనర్ ను కోరారు.

## జిల్లేడుచౌదర్ గూడా మండల్ బీసీ సేన మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో

# మహిళ గ్రామ కమిటీ ఎన్నిక

**అధ్యక్షులుగా కమ్మరి స్వాతికి నియామక పత్రాన్ని అందజేసిన జయ శ్రీకాంత్**




**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోనీ జిల్లేడు చౌదర్ గూడా మండలం పద్మారం గ్రామంలోజాతీయ బీసీ సేన మండల అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వ సుధాకర్ పాల్గొన్నారు. బీసీ సేన కమిటీ మహిళా ఉపాధ్యక్షురాలుగా సాహెబ్ గారి పద్మమ్మ ప్రధాన కార్యదర్శిగా సరస్వతి సహాయ కార్యదర్శిగా జయమ్మను కోశాధికారిగా కావలి అమృతమ్మను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జూపల్లి చంద్రశేఖర్ కార్యవర్గ సభ్యులు చెన్న బాల్రాజ్ ఫరూక్నగర్ మండల అధ్యక్షులు మేకల వెంకటేష్ పాల్గొని వారు మాట్లాడుతూ, బీసీలు ఆర్థికంగా సామాజికంగా విద్య రాజకీయాలలో రాణించి బీసీల హక్కులను సాధించుకోవడానికి జాతీయ బీసీ సేనయొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు గ్రామాలలో బీసీలు ఐకమత్యంగా ఉండి తమ హక్కులను సాధించుకొని ఉన్నత శిఖరాలకు ఎదగడానికి ప్రయత్నించాలన్నారు బీసీలు వెనుకబాటుతనానికి అందరూ సంఘటితంగా లేకపోవడం కారణమన్నారు.ప్రతి బీసీ కుల మతాలకతీతంగా తమ హక్కులను సాధించుకునే విధంగా ప్రయత్నం చేయాలని చట్టసభల్లో బీసీల స్థానాలు పెంచాలని బీసీల రిజర్వేషన్లు ప్రాతిపదికన సీట్లను కేటాయించాలని వారు అన్నారు బీసీలకు ఎలాంటి సమస్య వచ్చినా జాతీయ సేన అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు యువకులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

# కరాటేతో ఆత్మరక్షణ

**మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,సిఐ నరసింహారావు**






**ప్రజావినికిడి (కొత్తూరు):**మారుతున్న నేటి ఆధునిక సమాజంలో ఆత్మరక్షణ కోసం బాల,బాలికలకు కరాటే ఎంతో అవసరమని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,సిఐ నరసింహారావు అన్నారు.ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలో బోధి వర్మ కరాటే కుంపు గ్రాండ్ మాస్టర్ కరోళ్ళ నరసింహ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్,సిఐ నరసింహారావు హాజరై మెమోలు,బెల్టులు అందజేశారు.అలాగే కొంగర చాణుక్య బ్లాక్ బెల్ట్,దివ్య,దినేష్,శ్రీ చందన బ్రౌన్ బెల్ట్ లను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు తల్లిదండ్రులు కరాటేలో ప్రోత్సహించాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు కరాటే విన్యాసాలు ప్రదర్శించారు.అనంతరం విద్యార్థులకు బెల్టులు,ధృవ ప్రతాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ప్రసన్న లత యాదయ్య,కాంగ్రెస్ పార్టీ షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,కరాటే మాస్టర్లు ప్రభు,శ్రీరాములు,శ్రీశైలం,ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై రేవంత్‌కు చులకన భావం




హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎప్‌సెట్ ఫలితాలను సిఎం రేవంత్‌రెడ్డి తన జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి విడుదల చేయడం అహంభావమని మాజీ మంత్రిహరీష్‌రావు ఎక్స్ వేదికగా మండిపడ్డారు. ఇది పాలన మీద, విద్యార్థుల మీద ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి, మంత్రులు కూడా పోటీ పరీక్షల ఫలితాలను ఇంటి నుండి విడుదల చేయలేదని అన్నారు. అయితే కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి లేక జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుండి పాలన కొనసాగించే ఈ సిఎం, అటు పోలీసులను పని చేసుకోనివ్వడం లేదు, ఇటు అధికారులను పని చేయనివ్వడం లేదని ఆరోపించారు. సిఎం సెక్రటేరియట్ మొఖం చూడడం లేదని విమర్శించారు. ప్రజా పాలన అంటే ఇదేనా..? అని ప్రశ్నించారు. ఎప్‌సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు హరీష్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు అందగత్తెల ఆధ్యాత్మిక పర్యటన

హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:**

హైదరాబాద్ వేదికగా ఈ నెల 10 నుంచి 31 వరకు మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా నిర్వహించే రోజు వారీ కార్యక్రమాల వివరాల ప్రణాళికను ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసింది. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆయా ప్రదేశాల్లో చేపట్టే ఈవెంట్లకు సంబంధించి అధికారికంగా అన్ని ఏర్పాట్లు స్థానిక అధికారులు సిద్ధం చేశారు. ఈ నెల 12న బౌద్ధ ఆధ్యాత్మిక పర్యటనకు ఏర్పాట్లు చేశారు. ప్రపంచ సుందరి 2025 పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన కొంతమంది పోటీ దారులు నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనాన్ని సందర్శించనున్నారు. వీరి రాక సందర్భంగా నాగార్జునసాగర్ సమీపంలో ఉన్న బుద్ధవనంలో ప్రభుత్వ యంత్రాంగం ఏర్పాట్లన్నీ పూర్తి చేసింది. సుమారు 30 దేశాలకు



చెందిన ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొనే పోటీదారులు సోమవారం నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ ప్రాజెక్టు వద్ద ఉన్న బుధవానాన్ని సందర్శిస్తారు. ముందుగా వీరంతా హైదరాబాద్ నుండి బయలుదేరి నల్గొండ జిల్లా, చింతపల్లి సమీపంలో ఉన్న అతిథి గృహం వద్ద కాసేపు ఆగుతారు. అనంతరం అక్కడి నుండి బయలుదేరి విజయ్ విహార్ చేరుకుంటారు. అక్కడ ఫోటో సెషన్ తర్వాత బుద్ధవనం చేరుకుంటారు. ఈ సందర్భంగా సుమారు 24 మంది లంబాడా కళాకారులు వారికి లంబాడా నృత్యంతో స్వాగతం పలుకుతారు. మహా స్థూపం వద్ద స్వాగతం అనంతరం స్థూపం కనిపించేలా ఫోటో సెషన్ ఉంటుంది. ఇందుకుగాను అవసరమైన ఏర్పాట్లు చేశారు. ఆ తర్వాత మహా స్థూపంలోకి ప్రవేశించిన తర్వాత మహా స్థూపానికి సంబంధించిన వివరాలను పురావస్తు శాఖ ప్రతినిధులు వివరిస్తారు. అక్కడే ప్రపంచ సుందరీమణులు ధ్యానం తర్వాత ఇక్కడే 25 మంది బౌద్ధ సన్యాసులు బైలికుప్ప మహా బోధి పూజలు నిర్వహించడం జరుగుతుంది. అనంతరం జాతక వనాన్ని సందర్శిస్తారు. బుద్ధవనం ప్రాముఖ్యతను పురావస్తు, టూరిజమ్ ప్రతినిధి శివనాగిరెడ్డి ప్రపంచ సుందరీమణులకు వివరిస్తారు. జాతక వనం సందర్శన అనంతరం బుద్ధ చరితంపై 18 మంది కళాకారులు ఇచ్చే ప్రదర్శనను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు తిలకిస్తారు. రాత్రి భోజనం అనంతరం తర్వాత వీరు తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌ల కలర్స్ వెనుక ఉన్న మర్మం ఇదే

హైదరాబాద్, మే 11 **ప్రజావినికిడి:**
భారత రక్షణ వ్యవస్థలో ఒకటయిన భారత సైనిక దళం ప్రధాన కర్తవ్యం భూభాగాన్ని పరిరక్షించడంతో పాటు దేశంలో శాంతి భద్రతలను కాపాడుతూ దేశ సరిహద్దుల భద్రతను పర్యవేక్షించడం. ప్రస్తుత భారత ఆర్మీలో మొత్తం సుమారు 25 లక్షల మంది ఉన్నారు. ఇందులో 12 లక్షల మంది రిజర్వ్ సైన్యం, అనగా ఈ సైన్యం అవసరమయినపుడు మాత్రమే రంగంలోకి దిగుతుంది. ఇండియన్ ఆర్మీ యూనిఫామ్‌ల కలర్స్ వెనుక ఉన్న మర్మం ఇదే చాలా మందికి ఈ విషయం తెలియదు. దేశం మీద భక్తి ఉన్న ప్రతి ఒక్కరూ తప్పకుండ తెలుసుకోవాలి.

మీనింగ్ తెలుసుకుంటే మైండ్ పోద్ది భయ్యా
భారత సైన్యం, పారామిలిటరీ దళాలలో పనిచేస్తున్న సైనికుల యూనిఫాం వారిని గుర్తించడమే కాకుండా వారి విధులు, పరిస్థితులు, బాధ్యతలను కూడా ప్రతిబింబిస్తుంది.

భారత సైన్యం, పారామిలిటరీ దళాలలో పనిచేస్తున్న సైనికుల యూనిఫాం వారిని గుర్తించడమే కాకుండా వారి విధులు, పరిస్థితులు, బాధ్యతలను కూడా ప్రతిబింబిస్తుంది. వివిధ రంగులు, డిజైన్ల యూనిఫాంలు సైనికులు ఏ రకమైన విధిని నిర్వహిస్తున్నారో సూచిస్తాయి. సాధారణ, పోరాట, ఫ్రంట్‌లైన్ లేదా ప్రత్యేక కార్యకలాపాలను పేర్కొంటాయి. కల్నల్ సోఫియా ఖురేషి యూనిఫాంలో చేసిన మార్పు దీనికి గొప్ప ఉదాహరణ. ఆమె మొదటి రోజు ఆలివ్ గ్రీన్ యూనిఫాం ధరించారు. ఇది జనరల్ డ్యూటీ లేదా అడ్మినిస్ట్రేటివ్ పని కోసం ధరిస్తారు. విలేకరుల సమావేశంలో ఆమె పోరాట యూనిఫాం (కమౌఫ్లేజ్) ధరించారు. దీనిని కార్యాచరణ లేదా యుద్ధం లాంటి పరిస్థితులలో ఉపయోగిస్తారు. ఇది విధి రకాన్ని బట్టి యూనిఫాం ఎంపిక చేస్తుందని స్పష్టంగా చూపిస్తుంది.



## సైనిక యూనిఫాంల రకాలు, వాటి ఉపయోగాలు:

**1. జనరల్ డ్యూటీ యూనిఫాం (ఆలివ్ గ్రీన్)**
ఇది ఆర్మీ సిబ్బంది ఆఫీసు, శిక్షణ లేదా శాంతి సమయ విధుల సమయంలో ధరించే అత్యంత సాధారణ యూనిఫాం. ఈ రంగు సహజ వాతావరణంతో కలిసిపోతుంది. క్రమశిక్షణా భావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ యూనిఫాం చాలా కాలంగా సైన్యంలో సంప్రదాయంలో భాగంగా ఉంది.

**2. పోరాట యూనిఫాం (కమఫ్లేజ్)**
పోరాట యూనిఫాంలు సాధారణంగా ఆకుపచ్చ, గోధుమ, నలుపు రంగుల కలయికను కలిగి ఉంటాయి. ఇవి అరణ్యాలు, కొండలు, శత్రువు నుండి మభ్యపెట్టడానికి సహాయపడటానికి రూపొందించాయి. ఈ యూనిఫాంను కార్యాచరణ, ఉగ్రవాద వ్యతిరేకత, సరిహద్దు విధులకు ఉపయోగిస్తారు. ఇది సైనికుడి కదలికలను శత్రువు నుండి దాచిపెడుతుంది.

**3. హై ఆల్టిట్యూడ్ యూనిఫాం**
సియాచిన్ వంటి ఎత్తైన ప్రదేశాలు, చల్లని ప్రాంతాలలో మోహరించిన సైనికులకు థర్మల్ ఇన్సులేటెడ్ యూనిఫాంలు అందించాయి. మంచు ప్రాంతాలలో సైనికులకు చలి, కదలిక నుండి రక్షణ కల్పించడానికి ఈ యూనిఫాంలు ప్రత్యేకంగా రూపొందించాయి.

**4. ఎడారి యూనిఫాం:**
రాజస్థాన్, గుజరాత్ వంటి ప్రాంతాలలో సైనికులు లేత ఇసుక రంగు యూనిఫాంలు ధరిస్తారు. ఈ యూనిఫాం ఎడారి వాతావరణంలో ఏకాగ్రత పరిధిని, దాగి ఉండటాన్ని నిర్వహించడానికి సహాయపడుతుంది.

**5. తిరుగుబాటు నిరోధక యూనిఫాం:**
ఈ యూనిఫాం, అత్యంత మొబైల్, తేలికైనది. ఉగ్రవాద నిరోధక కార్యకలాపాలలో ఉపయోగిస్తారు. ఈ యూనిఫాం సైనికుడు త్వరగా కదలడానికి, పరిగెత్తడానికి, స్పందించడానికి అనుమతిస్తుంది.

## పారామిలిటరీ దళాల యూనిఫాంలు, వాటి లక్షణాలు

**1. ITBP (ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్)**

%ITBP% సైనికులను హిమాలయ సరిహద్దులలో మోహరిస్తారు. వారి యూనిఫాంలు సీజన్, ప్రాంతాన్ని బట్టి మారుతూ ఉంటాయి. మభ్యపెట్టే యూనిఫాంలు, ప్రత్యేక ఉన్ని దుస్తులను ఇక్కడ ధరిస్తారు. వారి యూనిఫాం హిమాచల్, ఉత్తరాఖండ్, లడఖ్ వంటి ప్రాంతాలలో పనిచేయడానికి అనుకూలంగా ఉంటుంది.

**2. CISF (కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం)**
CISF దేశంలోని కీలకమైన పారిశ్రామిక యూనిట్లు, విమానాశ్రయాలు, మెట్రో వ్యవస్థలను రక్షిస్తుంది. వారి యూనిఫాంలు ఎక్కువగా నీలం లేదా ఖాకీ రంగులో ఉంటాయి. ఇది ఆధునిక, వృత్తిపరమైన ఇమేజ్‌ను ప్రతిబింబిస్తుంది. ఈ యూనిఫాం జనంలో సులభంగా గుర్తించేలా చేస్తుంది. క్రమశిక్షణ గల రూపాన్ని ఇస్తుంది.

**3. RAF (రాపిడ్ యాక్షన్ ఫోర్స్)**
RAF యూనిఫాం తెల్లటి ప్రింట్లతో విలక్షణమైన నీలం రంగులో ఉంటుంది. ఈ యూనిఫామ్‌ను అల్లర్ల నియంత్రణ, జనసమూహ నిర్వహణ వంటి పనులలో ఉపయోగిస్తారు. నీలం రంగు ప్రజలలో శాంతి, నియంత్రణ భావనను సృష్టిస్తుంది.

## యూనిఫాంల ఎంపిక ఎందుకు మారుతూ ఉంటుంది?

సైనికులు అన్ని వేళలా ఒకే యూనిఫాం ధరించలేరు. యూనిఫాం రంగు, డిజైన్ వారి పని రంగం, వాతావరణం, విధి స్వభావం, స్థానాన్ని బట్టి మారుతుంది.

**- యుద్ధ మండలంలో మభ్యపెట్టడం**
**- ఆఫీసులో ఆలివ్ గ్రీన్**
**- ఎడారిలో ఇసుక రంగు**
**-శీతాకాలం కోసం తెల్లటి థర్మల్స్**
**వీటన్నింటి ఏకైక ఉద్దేశ్యం**
**- భద్రత, గుర్తింపు, వ్యూహాత్మక ప్రయోజనం.**
భారత సైన్యం, పారామిలిటరీ దళాల యూనిఫాం కేవలం డ్రెస్ కోడ్ మాత్రమే కాదు. అది విధికి అద్దం లాంటిది. ప్రతి రంగు, ప్రతి డిజైన్, ప్రతి నమూనా వెనుక వ్యూహాత్మక ఆలోచన, భద్రతా భావం, జాతీయ సేవ చేయాలనే సంకల్పం ఉన్నాయి. ఈ యూనిఫాం సైనికులకు గుర్తింపును ఇవ్వడమే కాకుండా గౌరవం, బాధ్యతకు చిహ్నంగా కూడా ఉంది.

# టెస్ట్ జట్టు సారథిగా గిల్

న్యూఢిల్లీ: సుదీర్ఘ ఫార్మాట్‌కు రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడంతో.. భారత టెస్ట్ జట్టు సారథిగా శుభ్‌మన్ గిల్, ఉప నాయకుడిగా రిషభ్ పంత్ ఎంపిక ఖాయమైనట్టు తెలిసింది. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ సిరీస్‌లో కొన్ని టెస్ట్‌లకు రోహిత్ స్థానంలో పేసర్ బుమ్రా కెప్టెన్‌గా వ్యవహరించాడు. కానీ తరచూ గాయాలతో బాధపడే బుమ్రా ఇంగ్లండ్‌తో పూర్తిగా ఐదు టెస్ట్‌లు ఆడే పరిస్థితి కనిపించడంలేదు. దీంతో అతడిని సారథిగా ఎంపిక చేసే అవకాశం లేదు. అలాగే కెప్టెన్‌గా చేసిన బుమ్రాను వైస్-కెప్టెన్‌గా నియమించడం సబబు కాదని బోర్డు ఆలోచిస్తోంది. దాంతో గిల్‌ను సారథిగా ఎంపిక చేస్తే..పంత్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించాలని సెలెక్టర్లు, బీసీసీఐ ఇప్పటికే నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. కెప్టెన్సీ రేసులో కేఎల్ రాహుల్ పేరు వినిపించినా, ఇప్పటికే 33 ఏళ్ల వయసున్న అతడిని భవిష్యత్ ప్రయోజనాలకు అనుగుణంగా చూడలేమని బోర్డు భావించిందట.





# చిక్కుల్లో అంబటి రాయుడు



భారత్-పాకిస్తాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో గురువారం ఐపీఎల్ మ్యాచ్‌ను నిలిపివేశారు. ఇప్పుడు ఏకంగా ఐపీఎల్ 2025నే వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు. 'ఆపరేషన్ సింధూర్' తర్వాత రెండు దేశాల సైన్యా మధ్య వార్ నడుస్తోంది. పాకిస్తాన్ ప్రతి దుష్ట ప్రయత్నానికి భారత సైన్యం తగిన విధంగా సమాధానం ఇస్తోంది. టీమ్ ఇండియా క్రికెటర్లు కూడా నిరంతరం దేశ సైన్యానికి ధైర్యం చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ భారత క్రికెటర్ అంబాటి రాయుడు చేసిన ఒక పోస్ట్ దుమారం రేపింది.అంబాటి రాయుడు '%ఢ%' లో గురువారం మే 8న ఒక పోస్ట్ చేశాడు. పాకిస్తాన్ భారతదేశంపై డ్రోన్, క్షిపణుల దాడి చేసిన సమయంలో ఈ పోస్ట్ చేశాడు. భారత సైన్యాల వాయు రక్షణ వ్యవస్థ ఈ దాడులను తప్పికొట్టాయి. పాకిస్థాన్ దుష్ట పన్నాగాలపై భారతదేశం ఘాటుగా స్పందిస్తున్న వేళ రాయుడు, "కన్నుకు కన్ను అంటే ప్రపంచమంతా అంధకారమవుతుంది." అని ట్వీట్ చేశాడు. ఆయన పోస్టుపై నెటిజన్లు ఫైర్ అయ్యారు. ఒక నెటిజన్ వెంటనే ట్వీట్‌ను తొలగించమని కోరాడు. మరొకరు, మనం అలా అనుకుంటున్నంత వరకు మన రెండు కళ్ళు పోతాయని అన్నారు.వివాదం పెరుగుతున్న విషయాన్ని గమనించిన రాయుడు మరో పోస్ట్ చేసి నష్ట నివారణకు ప్రయత్నించాడు. ఆయన రాశారు-"జమ్మూ కాశ్మీర్, పంజాబ్, భారత సరిహద్దులోని ఇతర ప్రాంతాలలో అందరి భద్రత, శాంతి కోసం ప్రార్థన చేస్తున్నాను. దీనితో ప్రభావితమైన ప్రతి ఒక్కరికి బలాన్ని, భద్రతను , త్వరితగతిన కోలుకునే శక్తి ఇవ్వాలాని ఆశిస్తున్నాను. జై హింద్." అని పోస్టు చేశాడు. ఏప్రిల్ 22న పహల్గాంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 నిర్దోషులను చంపారు. దీనికి ప్రతిగానే భారతదేశం, పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద కేంద్రాలపై దాడి చేసింది. మొత్తం 9 ఎయిర్ స్ట్రైక్‌లు చేసింది. ఈ ఎయిర్ స్ట్రైక్‌లో పాకిస్తాన్‌లోని ఉగ్రవాద కేంద్రాలను నాశనం అయ్యాయి. అప్పటి నుంచి పాకిస్తాన్ ఆగ్రహంతో ఊగిపోతోంది. ఏదోలా భారత్‌ను దెబ్బతీయాలని విఫలయత్నం చేస్తోంది. పాకిస్థాన్ చేస్తున్న అన్ని దుస్సాహసాలను భారత్ విజయవంతంగా తిప్పికొడుతోంది.

# ఐపీఎల్ రీస్టార్ట్.. బీసీసీఐకి కొత్త తలనొప్పి.. ఈజీ కాదు ..

ఇండో-పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు నేపథ్యంలో ఐపీఎల్-2025ను అర్ధంతరంగా నిలిపివేసింది బీసీసీఐ. అనంతరం క్యాష్ రిచ్ లీగ్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసింది బోర్డు.%రసవత్తర పోరాటాలతో ప్రేక్షకులకు మస్తు వినోదం పంచుతున్న ఐపీఎల్-2025 అర్ధంతరంగా ఆగిపోయింది. భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా క్యాష్ రిచ్ లీగ్ నయా సీజన్‌ను వారం రోజుల పాటు వాయిదా వేసింది భారత క్రికెట్ బోర్డు. దీంతో మిగిలిన ఐపీఎల్ మ్యాచులు నిర్వహిస్తారా.. లేదా.. అనే అనుమానాలు నెలకొన్నాయి. అయితే తాజాగా కాల్పుల విరమణకు ఇండో-పాక్ ఒప్పుకోవడంతో ఐపీఎల్ రీస్టార్ట్‌కు మార్గం సుగమమైంది. ఈ సమయంలో బీసీసీఐకి కొత్త తలనొప్పి షురూ అయింది. వీటిని సాల్వ్ చేయడం అంత ఈజీ కాదు.

ఐపీఎల్‌ను రీస్టార్ట్ చేసేందుకు భారత క్రికెట్ బోర్డు చకచకా చర్యలు తీసుకుంటోంది. క్యాష్ రిచ్ లీగ్‌లో ఇంకా మిగిలి ఉన్న 16 మ్యాచుల నిర్వహణ విషయమై మే11న కీలక సమావేశం నిర్వహించనుంది బోర్డు. వీలైనంత త్వరగా లీగ్‌ను రీస్టార్ట్ చేయడంపై ఈ మీటింగ్‌లో డెసిషన్ తీసుకునే చాన్స్ ఉంది. అయితే ఫారిన్ ప్లేయర్లు, కోచింగ్ స్టాఫ్, సెక్యూరిటీ ఇష్యూస్ లాంటివి బోర్డును ఇబ్బంది పెడుతున్నాయి. టోర్నమెంట్ అర్ధంతరంగా ఆగిపోవడంతో విదేశీ ఆటగాళ్లు, కోచ్‌లు తమ ఇళ్లకు వెళ్లిపోయారు. ఐపీఎల్ రీస్టార్ట్ అయితే వాళ్లందర్నీ వెనక్కి తీసుకురావడం బిగ్ చాలెంజ్‌గా మారే డేంజర్ ఉంది. భారత్-పాకిస్థాన్ మధ్య కాల్పులు ఆగాయి. అయితే పాక్ సీజ్‌ఫైర్‌ను ఉల్లంఘిస్తూనే ఉంది. మాట తప్పే అలవాటు ఉన్న శత్రుదేశం.. ఇండియాపై మళ్లీ దాడులకు దిగదని చెప్పలేం.







దీంతో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ ఆటగాళ్లు క్యాష్ రిచ్ లీగ్ కోసం తిరిగి ఇండియాకు వస్తారా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. ఒకవేళ ఓవర్సీస్ ప్లేయర్లు రాకపోతే మాత్రం లీగ్ కళతప్పే డేంజర్ ఉంది. దీంతో పాటు ఆటగాళ్ల భద్రత అంశం మీద కూడా భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్లేయర్లు ఉండే హోటల్స్, స్టేడియాలకు భారీగా భద్రతను కేటాయించే పరిస్థితులు కనిపించడం లేదు. ఈ సమస్యల్ని బీసీసీఐ పరిష్కరించాల్సి ఉంటుంది. అందుకోసం అటు ఓవర్సీస్ ఆటగాళ్లతో మాట్లాడి వారికి భరోసా ఇవ్వాలి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోనూ చర్చలు జరపాల్సి ఉంటుంది. ఈ తలనొప్పుల నుంచి బోర్డు ఎలా బయటపడుతుందో, లీగ్‌ను ఎలా రీస్టార్ట్ చేస్తుందో చూడాలి.



# ఇది సూపర్‘హిట్’ బొమ్మ.. ఒకేచోట కలిసిన టాలీవుడ్ దర్శకులు

నాని హీరోగా శైలేశ్ కొలను  దర్శకత్వం వహించిన చిత్రం ‘హిట్: ది థర్డ్ కేస్’ మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో శైలేశ్ తాజాగా తోటి దర్శకులతో మీట్ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. “కష్ట సమయాల్లో నాకు తోడుగా నిలిచిన వ్యక్తులతో నా విజయాన్ని పంచుకోవడం కంటే మంచి మార్గం ఏముంటుంది. టాలీవుడ్‌లోని మేమంతా (ఫొటోలోని దర్శకులను ఉద్దేశించి) ఎప్పుడూ టచ్‌లోనే ఉంటాం. యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూనే ఉంటాం. సినిమాలను కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. ఇదే కుటుంబం అంటే” అని శైలేశ్ కొలను రాసుకొచ్చారు. ఈ ఫొటోలో సాయి రాజేశ్, బుచ్చిబాబు, శివ నిర్వాణ, అనుదీప్, మున్నా, పవన్ సాధినేని, రాహుల్ సాంకృత్యాయన్, భరత్ కమ్మ, చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ, శ్రీరామ్ ఆదిత్య, సందీప్ రాజ్, వెంకీ కుడుముల, వశిష్ఠ, హసిత్, వివేక్ ఆత్రేయ, సాగర్ కె.చంద్ర వంటి దర్శకులను చూడొచ్చు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

## ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ నూతన చిత్రానికి “ప్రేమిస్తున్నా” టైటిల్ ఖరారు..!!



**ప్రజావినికిడి,(హైదరాబాద్):** వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనకదుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమాకు ప్రేమిస్తున్నా టైటిల్ ను ఖరారు చేశారు. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు.

అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది,లవ్ లో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్ తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భాను. యంగ్ జనరేషన్ మళ్ళీ మళ్ళీ చూడాలనుకునే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి.సాలూరి రాజేశ్వర రావు గారి కుటుంబం నుండి వస్తోన్న సిద్ధార్థ్ సాలూరి ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు.ఈ సినిమా కోసం ఐదు సూపర్బ్ సాంగ్స్ ను ఇచ్చారు.ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీ కాబోతోంది.ప్రముఖ రచయితలు సాహిత్యం అందించారు.భాస్కర్ శ్యామల ఈ సినిమాకు తనదైన స్టైల్ లో సినిమాటోగ్రఫీ అందించారు,అనిల్ కుమార్ అచ్చుగట్ల ఈ సినిమాకు ఆలోచింపజేసే విధంగా సంభాషణలు రాయడం జరిగింది.ఈ సినిమాకు నిర్వహణ మర్రి రవికుమార్,ఈ చిత్రంలో ఇద్దరు ప్రముఖ నటులు ముఖ్య పాత్రల్లో నటించారు,వారి వివరాలు త్వరలో తెలియనున్నాయి.సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో సాత్విక వర్మ,ప్రీతి నేహా ఇద్దరూ పోటీపడి నటించారు,వీరిమధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా, నెక్ట్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్ తో దర్శకుడు భాను రూపొందించారు.

## ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. చ%చీ=చీవవశ్రీ% అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి ‘డ్రాగన్’ అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.





## ‘మహావతార్: నరసింహ’ గ్లింప్స్ విడుదల

హోంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న భారీ యానిమేటెడ్ చిత్రం ‘మహావతార్: నరసింహ’.. తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. ఆపై సినిమా రిలీజ్ తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. కేజీఎఫ్,సలార్,కాంతార వంటి భారీ ప్రాజెక్ట్‌లను నిర్మించిన ఆ సంస్థ దర్శకుడు అశ్విన్ కుమార్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ప్రీమియర్‌ను గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(ఇఫ్ఫీ)లో ప్రదర్శించారు. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో జులై 25న  ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు. సామ్ సీఎస్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండగా.. శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్‌లు నిర్మిస్తున్నారు.  మహావతార్ సిరీస్‌లో భాగంగా వస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం. అయితే, ఈ కథకు సీక్వెల్‌గా ఇతర అవతారాలతో పలు సినిమాలు రానున్నాయన మేకర్స్ హిట్ ఇచ్చారు. యానిమేషన్‌లో ఈ చిత్రం ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తుందని దర్శకుడు తెలిపారు. ప్రహ్లాదుడి చరిత్ర, విష్ణువుకు, హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఇందులో చూపిస్తున్నట్లు అశ్విన్ చెప్పారు. దీన్ని రూపొందించడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పట్టింని ఆయన చెప్పారు. మహావతార్ సిరీస్‌లో రానున్న తొలి సినిమాగా ‘మహావతార్: నరసింహ’ తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా ఇతర అవతారాలతో మరో రెండు సినిమాలు రాబోతున్నట్లు తెలుస్తోంది.



## డబ్బింగ్ షురూ.. ప్రభాస్ ‘ది రాజా సాబ్’ నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ప్రభాస్ వచ్చే వారం నుంచి తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రోడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613